విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర-ఉండి: ప్రజలు కోరిన ధృవ పత్రాలు అందించి జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.శనివారం ఉండి మండలం పాందువ్వ గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక క్యాంపునకు జిల్లా కలెక్టరు ఆకస్మికంగా సందర్శించారు. తొలి రోజు కార్య క్రమంలో ఒక చిన్న గ్రామంలో 350 ధృవ పత్రాలను అందించడం పట్ల జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఆయా పథకాలు అమలు చేయడం, వారికి కావలసిన వివిధ ధృవ పత్రాలను అందించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. శాఖల మధ్య సమన్వయం ఉన్నప్పుడే ప్రభుత్వం ఏ కార్యక్రమం తలపెట్టినా విజయవంతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డిసిఓ యం. రవికుమార్, ఇన్‌చార్జి తహశీల్దారు యస్ వి యస్ నాయుడు, యంపిడిఓ ఎ. వెంకట అప్పారావు, వివిధ శాఖలు అధికారులు, గ్రామ సర్పంచి యామిని ప్రియాంక, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఫిష్ ఆంధ్రకు అనుసంధానమైన లైవ్ ఫిష్ వాహనాలు వినియోగించుకోవాలని ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సబ్సిడీపై నాలుగు చక్రాల వాహనాలను జండా ఊపిఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య శాఖ ద్వారా ఎస్ టి, ఎస్ సిలకు 60 శాతం సబ్సిడీపై, బీసీలకు 40 శాతం ఓసీలకు 30శాతం సబ్సిడీపై ఈ వాహనాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపవరం సర్పంచ్ మూరా అలంకారం, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ దండు వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి హైస్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: మండలంలోని గొల్లపల్లి శ్రీఅన్నే రామ కృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీభాను స్మైల్ దంత వైద్య శాల నూజివీడు వారు డా.దేవిశెట్టి దినేష్ బాబు, కుమారి దంపతులు సిబ్బంది పాఠశాలలో 6 వతరగతినుండి 10వతరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు దంత పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. దంత సమస్యలో భాగంగా పళ్ళు ఎత్తుగా ఉండటం, కలర్ మారడం, పాలపళ్ళు, కొంత మందికి క్లిప్స్, రూట్ కెనాల్ ఇతర సమస్యలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి. రాధికా రాణి ఉపాధ్యాయులు పి. రవీంద్ర, సాకా రవి , లైబ్రేరియన్ నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

విశాలాంధ్ర-ఉంగుటూరు : కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఏలూరు వారు లావణ్య సిస్టర్ వారిచే పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుళ్ల ప్రసాద్ రావు అధ్యక్షత వహించారు. బి.కెలావణ్య విద్యార్థులకు రాజయోగం , జ్ఞాన యోగం ,స్వీయ ప్రేరణ, స్వీయ క్రమశిక్షణ ,ఏకాగ్రత ధారణ ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, విద్యపట్ల ఛాలెంజింగ్ వంటి అంశాలను వివిధ ఎక్సర్సైజుల ద్వారా విద్యార్థులకు నేర్పించారు ఇవి నేర్చుకోవడం ద్వారా విద్యార్థి జీనియస్లుగా మారగలరని కావున ప్రతి ఒక్క విద్యార్థి తప్పక అభ్యాసం చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు యోగాసనాలు ప్రదర్శన చేశారు. విద్యార్థులకు బహు మతులు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సిస్టర్ సుధారాణి ,పాఠశాల ప్రథమ సహాయకులు సిహెచ్ శ్రీనివాస్ కుమార్ స్టాఫ్ సెక్రటరీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులుగా శశిధర్

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ గా ఎం. శశిధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో సిబ్బంది నిర్దేశించిన సమయానికి ఆసుపత్రికి హాజరై ప్రజలకు వైద్య సేవలందించేలా చూడాలని కలెక్టర్ శశిధర్ ని ఆదేశించారు.

జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-దెందులూరు: ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి కుల, మత, ప్రాంతీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శనివారం దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామ పంచాయితీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమానికి దెందులూరు శాసన సభ్యులు కొఠారి అబ్బయ్యచౌదరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నెలరోజులపాటు ఏలూరులోని 605 సచివాలయాల్లో నిర్వహించనున్నట్టు చెప్పారు. సోమవరప్పాడు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు 90శాతం మందికి అందించడం ఆశ్చర్యపరిచిందని తెలిపారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం సోమవరప్పాడులో మొదటి రోజు జగనన్నసురక్ష కార్యక్రమం ప్రారంభంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి జూన్, 24 నుంచి 30 వరకు వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టి ఇంకా అర్హత ఉండి సాంకేతకపరమైన సమస్యలున్న వాటిని గుర్తించిన వాటిలో 168 సమస్యలు వచ్చాయని తెలిపారు. ఈ జగనన్న సురక్ష పథకాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం 30 రోజుల పాటు జిల్లాలో ప్రతి గ్రామంలోను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ సోమవరప్పాడు గ్రామంలో 91శాతం కుటుంబాలకు మంచి చేయడం జరిగిందని తెలిపారు. సోమవరప్పాడు గ్రామంలో సుమారు రూ. 40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యంపిపి బొమ్మనబోయిన సుమలత, జెడ్పిటిసి నిట్టాసీల నవకాంతం, వైస్ యంపిపి వేమూరి జితేంద్ర కుమార్, గ్రామ సర్పంచ్ సరిగే నాగరాజు, ఉప సర్పంచ్ సొదిమెళ్ల స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -కైకలూరు : గతంలో ప్రజా సమస్యలు, అవసరాలు తీరాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరిగితే గాని సమస్యలు పరిష్కారం అయ్యేవి కావు కానీ బట్ ఫర్ ది చేంజ్, మొట్ట మొదటిసారి ఏ ప్రభుత్వం తలపెట్టలేని విధంగా వాలంటీర్లు, అధికారులు ప్రజల ఇంటివద్దకు వెళ్లి వారికీ అవసరమైన సర్టిఫికెట్స్ ను సంక్షేమ పథకాలను అందించటానికి ప్రభుత్వ తక్షణ చర్యలకు కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరు మండలం కొట్టాడ గ్రామ సచివాలయ పరిధిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మంజురైన సర్టిఫికెట్స్ ను దరఖాస్తుదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసి కూరెళ్ల బేబీ, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, అధికారులు, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

- ఎం.ఎల్.సి వంక రవీంద్రనాథ్

విశాలాంధ్ర-తణుకు: ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో,ప్రభుత్వం ప్రజలకు మేలైన సేవలు చేయడానికి అన్ని విధాలా పనిచేస్తున్నదని శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు . తణుకు 1వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న రవీంద్ర నాథ్ ప్రభుత్వ చిత్త శుద్ధి ఏ విధంగా ఉందో తెలియచేశారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతీ ఇంటికి తిరిగి వారికి కావాల్సిన ధృవపత్రాలు , ఆధార్ కార్డు లో మార్పులు, కౌలు ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల మార్పులు,ఏ విధమైన రుసుము లేకుండా సర్టిఫికెట్స్ అందజేయడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలంతా పూర్తి మద్దతు ఇచ్చి మరింత సౌకర్యాలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కారుమూరి సునీల్, పట్టణ అధ్యక్షులు మగ్గిన సూర్య, జె సి ఎస్ బలరాం, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-నూజివీడు : ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు.శనివారం మండలంలోని అన్నవరంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రతాప్ ప్రారంభించారు.ఈ పథకంలో ప్రభుత్వం అందిస్తున్న పలు సేవలకు సంబంధించి సర్టిఫికెట్లను 503 మంది లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల చెంతకే అధికారులను పంపి ప్రజలకు పథకాలు చేరువ చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష స్పెషల్ ఆఫీసర్ రామ్మోహనరావు,జడ్పీ వైస్‌చైర్మన్ కృష్ణంరాజు,యంపిపి ఆరేపల్లి శిరీష,అన్నవరం సర్పంచ్ మొలుగుమాటి శ్రీలక్ష్మి, తహశీల్దారు యల్లారావు, యంపిడిఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కలిదిండి: విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం కరేటి వెంకన్న బాబు (50) తన సొంత రొయ్యల చెరువు వద్ద పచ్చగడ్డిని కోస్తుండగా కరెంటు వైర్ తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు భార్య కరేటి చింతలమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

న్యాయవాదుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -భీమవరం: న్యాయవాదుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం జులై 4వ తేదీన ఐఎఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనల్లో న్యాయవాదులు పాల్గొనాలని ఐఎఎల్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏలేటి న్యూటన్ పిలుపునిచ్చారు. శనివారం భీమవరంలో జరిగిన ఐఎఎల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జులై 4న అన్ని కోర్టుల సముదాయాలు వద్ద జరిగే ఆందోళనలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల సంక్షేమ నిధికి వంద కోట్లు కేటాయించాలని లా నేస్తం పథకాన్ని ప్రతి నెలా ఖచ్చితంగా అమలు జరపాలని, మృతి చెందిన న్యాయవాదులకు అందచేసే ఎక్స్‌గ్రేషియో 10లక్షలకు పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమ నిధికి 30 కోట్లు ఇచ్చి చేతులు ప్రభుత్వం దులుపు కుందని వెంటనే మ్యాచింగ్ గ్రాంటును మంజూరు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో ఐఎఎల్ నాయకులు వై.వి.ఆనంద్, నాగబాబు, నాగేంద్ర, వీరవల్లి శ్రీను, వీరవల్లి బాబ్జీ, జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 లక్షల విలువైన కోడి పుంజులు చోరీ

విశాలాంధ్ర - లింగపాలెం : మఠంగూడెం పంచాయితీ శివారు గ్రామమైన సుందరరాజుపేటలో కాట్రు ఆనంద్‌కు చెందిన మేలు జాతి రకం 15 కోడిపుంజులను, ఐదు కోడి పెట్టలను శనివారం తెల్లవారుజామున దొంగిలించారు. వీటి విలువ దాదాపు రూ. 2 లక్షలు ఉంటుందని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పంట పొలాల్లో పెంచుతున్న వీటిని ఎవ్వరూ లేని సమయంలో దొంగిలించారని బాధితుడు పేర్కొన్నాడు.

క్రైస్తవులకు న్యాయం జరగాలి

విశాలాంధ్ర - లింగపాలెం : క్రైస్తవులపై జరుగుతున్న దాడుల నుంచి కాపాడుకునేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన కథోలిక్ న్యాయవాదుల సమావేశంలో(కానన్) పలు అంశాలపై చర్చ జరిగిందని సంస్థ న్యాయవాదుల పరిశీలకులు లక్కపాం చైతన్య తెలిపారు. గత నెల 29వ తేదీన సంస్థ అధ్యక్షులు పొలిమెర జయరావు అధ్యక్షతన హైదరాబాదులో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైతన్య శనివారం లింగపాలెంలో జరిగిన సమావేశంలో వివరించారు. కథోలిక్‌ల కోసం ప్రత్యేక న్యాయశాస్త్రం ఉందని, దీనిని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవటంపై చర్చ జరిగిందని అన్నారు. ఈ న్యాయ శాస్త్రంపై క్రైస్తవులు అవగాహన పెంచుకునేందుకు సదస్సులు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. క్రైస్తవులపై దాడులు జరుగుతున్నా, ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నా, మత బోధకులకు మతస్థులకు అన్యాయాలు జరుగుతున్నా తగిన న్యాయం జరగకపోవటం అన్యాయంగా నిర్ణయించారు. హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఏపీ హైకోర్టు మాజీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ ముఖ్య అతిధిగా పాల్గొన్నారని సంస్థ పరిశీలకులు బాల, ఎలెక్స్, ఇమ్మాన్యుయేలు తగు సూచనలు చేశారని చైతన్య తెలిపారు.

వైద్యులే ప్రాణ ప్రదాతలు

విశాలాంధ్ర-ఉండి: వృత్తిల్లోకెల్లా అతి పవిత్ర మైన వృత్తి వైద్యం అని వైద్యులు ప్రాణ ప్రదాతలని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న అనంత లక్ష్మి, కన్నెగంటి రూత్ కళ అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలను యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు క్లబ్ అధ్యక్షురాలు వేగేశ్న అనంత లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కన్నెగంటి రుత్ కళ మాట్లాడుతూ అమ్మ జన్మను ఇస్తే డాక్టర్ పునర్జన్మ ఇస్తాడని తెలిపారు. క్లబ్ పరిపాలన అధికారి రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ కరోనా సమయం లో వైద్యసిబ్బంది అందించిన సేవలు అభినందనీయ మని అన్నారు. ఆసుపత్రి ఎం పి హెచ్ ఓ ఎం రత్నరాజు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్‌ను సత్కరించటం అభినందనీయమన్నారు. డాక్టర్ డి బెన్ని శ్యామ్యూల్ మాట్లాడుతూ వైద్య సేవలు దైవం తో సమానం అన్నారు. తన సేవలను గుర్తించి సత్కారం చేసినందుకు క్లబ్ కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ ఉపాధ్యక్షులు, లయిన్ సత్తి బ్రహ్మారెడ్డి, లయన్ గాదిరాజు రంగరాజు, లయిన్ కాగిత మహం కాళి, లయిన్ భూపతిరాజు హరినాథ్ రాజు, లయన్ బొండాడ సూర్య బ్రహ్మ నందం, లయిన్ కలిదిండి సీతా రామరాజు, లయిన్ పెన్మెత్స రంగప్రసాద్ రాజు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తి ఉందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ నిత్యం ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించే విధంగా పనిచేస్తున్నారన్నారు. భీమవరం మండలం తాడేరు గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ఇప్పటివరకు 99 శాతం హామీలను అమలు చేశారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రజలు అనేక వ్యయ ప్రయాసలకోర్చి తిరగనవసరం లేకుండా వలంటీర్ నేరుగా తనకు కేటాయించిన 50 కుటుంబాల వద్దకు వెళ్లి ప్రభుత్వ ఫలాలను ఆ కుటుంబాలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి 28 రోజులు పాటు కార్యక్రమాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జగనన్న సురక్ష పథకంలో 459 మంది ఈ గ్రామం నుండి పలు సర్టిఫికెట్లను పొందడానికి దరఖాస్తులు చేసుకోగా 427 మందికి ఈ సర్టిఫికెట్స్ అందించినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, ఎంపీపీ జిల్లా ఛాంబర్ అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏ ఎం సి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, డిప్యూటీ తహసీల్దార్ గ్రంధి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్రకు
సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర - ఏలూరు : సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్రకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ సంఘీభావం తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం వద్ద పాద యాత్రగా వస్తున్న నాయ కులకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ లతో కలసి రామచంద్ర రావు పేట, పార్కు వరకు పాదయాత్రలో స్వయంగా పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, కొండేటి బేబీ, కంచర్ల గురవయ్య, జేవి రమణ రాజు, జిల్లా సమితి సభ్యులు తొర్లపాటి బాబు, ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, పార్టీ సభ్యులు కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి, ఉప్పులూరి భవాని, తెర్లాపు శ్రీను, కొండేటి రాంబాబు, కొండేటి విక్రమ్, డీజే జగన్నాథం, నాగం అచ్యుత్,బుగ్గల ప్రభాకర్, ఎంఏ హకీమ్, ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ నాయకులు నాగరాజు, శ్రీను, జి. బండియ, ఎం. రాంప్రసాద్, కె. యశ్వంత్, ఎం.నాగేంద్ర, డి.నూకరాజు, టి. రాంబాబు, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యులకు సన్మానం

విశాలాంధ్ర-ఏలూరు: డాక్టర్ బి.సి. రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే డాక్టర్స్ డే సందర్భంగా శనివారం ఏలూరు ఆంధ్రా హాస్పిటల్ అధినేత, ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ ఎం.ఎల్.వి. ప్రసాద్, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ ఎ.శివ సాయి భరద్వాజ్,ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఎం.ఎల్.ఎస్. జె.స్వరూపరెడ్డిలను జిల్లా లయన్స్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ అమరశ్రీ ఘనంగా సన్మానించారు. డాక్టర్ల సేవను గుర్తించి వీరిని దుశ్శాలువాలు, పుష్పమాలలతో అమరశ్రీ సత్కరించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పి. విజయభాస్కరరెడ్డిని కూడా సన్మానించారు.

ఫోటోగ్రఫీ వర్క్ షాప్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కామవరపుకోట: ఈనెల 7,8 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే ఫోటోగ్రఫీ వర్క్ షాప్ ను విజయ వంతం చేయాలని ఏలూరు జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూరిబాబు పిలుపు నిచ్చారు. శనివారం కామవరపుకోట రోజా ఫోటో స్టూడియో నందు కామవరపుకోట మండల ఫోటోగ్రాఫర్ల సమావేశంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ అందుబాటులోకి వచ్చిన నూతన టెక్నాలజీ ద్వారా ప్రతిభ కలిగిన ఫోటోగ్రాఫర్లు పట్టణాలకు దీటుగా పల్లెల్లో సైతం తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం సంతోషకరమన్నారు. ఫోటోగ్రఫీలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులను తెలుసుకోవడం ఫోటోగ్రాఫర్ల బాధ్యత అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రాఫర్లు రోజా, భాను, మధు, ఆనంద్, బద్రి, శ్రీను, నగేష్, దేవులపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-మండవల్లి: సమాజంలో వైద్యులు,ఆరోగ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని మండవల్లి గ్రామ సర్పంచ్ మెండా ఝాన్సీ అన్నారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా మండవల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనీల, మేరీ కత్రినాలను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించారని ఝాన్సీ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎనలేనిదని వైసీపీ నాయకులు మెండా సురేష్ అన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు..

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-మండవల్లి: సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని పథకాల ఫలాలు నేరుగా లబ్దిదారుల ఖాతాలకే చేరుతున్నాయని శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. శనివారం అయ్యవారి రుద్రవరం గ్రామంలో జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో ఎంఎల్‌సి, ఎంఎల్ఏ పాల్గొని ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. జగనన్న సురక్షలో ఉచితంగా అందిస్తున్న సేవలను వివరించారు. విద్యార్థులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. తహసీల్దారు కె.రాజ్‌కుమార్, ఎంపిడిఓ టికె. వెంకటరమణ, ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గా ప్రసాద్,సర్పంచ్ బోనం శేషగిరి, వైసిపి నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సిఎస్ఎన్‌లో ఘనంగా డాక్టర్స్ డే

విశాలాంధ్ర -భీమవరం: డాక్టర్ సి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో డాక్టర్స్ డే ను శనివారం నిర్వహించి ప్రముఖ పిల్లల వైద్యులు, కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చీడే సత్యనారాయణను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కళాశాల జాయింట్ సెక్రెటరీ వడుపు గోపి, డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సకుమళ్ల సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి.సలీం ఖాన్, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, బాపూజీ, మురళి, మద్దుల రాము తదితరులు పాల్గొన్నారు.

గుమస్తా మృతి

విశాలాంధ్ర - లింగపాలెం : రంగాపురం వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో గుమస్తాగా పనిచేస్తున్న బి.భాస్కరరావు(47) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఈయన మృతికి సంతాపంగా సహకార సంఘ కార్యాలయాన్ని మూసివేశారు. భాస్కరరావు మృతికి సహకార సంఘ చైర్‌పర్సన్ రెడ్డిన శ్రీను, కార్యదర్శి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది నివాళులు అర్పించారు. రంగాపురం సర్పంచ్ ముసునూరు రాము, ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టియమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

పశ్చిమ గోదావరి జిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం బ్రాంచి, డోర్ నెం. 2-1-37, మొదటి అంతస్తు, కోస్టల్‌ఏరియా బ్యాంకు పైఅంతస్తు, కె.ఎన్.రోడ్, మెయిన్ రోడ్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా, పిన్: 534 001. **ఫోన్: 08818- 224423. తేది: 11-07-2023, సమయం: ఉదయం 9:30 గంటలకు.**

ఏలూరు: 7979 8005 8206 8222 8236 8237 8249 8254 8255 8268 8303 8355 8356 8364 8421 8473 8478 8498 8507 8578 8586 8592 8598 8608 8635 8658 8659 8660 8677 8696 8702 8709. **జంగారెడ్డిగూడెం:** 8867 8898 15984 16055 16060 16095 16124 16138 16144 16146 16178 16194 16211 16249 16265 16279 16309 16317 16318 16339 16375 16382 16386 16388 16400 16450 16474 16478 16483 16485 16489 16494 16503 16511 16538 16559 16610 16617 16636 16638 16644 16652 16661 16680 16685 16687 16689 16698 16712 16724 16732 16738 16739 16740 16748 16777 17305 17328 17450 17451 17474 17597 17618 17631 17635 17655. **కొయ్యలగూడెం:** 12812 12813 12814 12852 12859 12863 13072 13178 13185 13268 13269 13283 13290 13308 13313 13317 13321 13323 13332 13340 13357 13360 13374 13380 13384 13385 13386 13390 13407 13410 13414 13421 13436 13440 13443 13448 13454 13461 13478 13479 13480 13484 13508 13554 13568 13575 13611 13618 13623 13632 13653 13685 13689 13705 13706 13710 13721 13745 13806 13844 13856 13909 13978 14016 14025 14061 14092 14131 14153 14157 14163 14166 14171 14179 14247 14274 14285. విడదవోలు: 5842 5970 5971 5972 5973 5974 5975 5976 5977 5978 10306 10897 10922 10944 11102 11139 11359 11396 11429 11493 11506 11507 11565 11582 11637 11640 11650 11697 11728 11765 11774 11817 11820 11900 11923 11937 11938 11959 11960 11969 11998 12008 12029 12038 12041 12045. **తాడేపల్లిగూడెం:** 8176 8888 9044 9193 9268 9402. **తణుకు:** 8677 8764 8784 8817 8818 8838 8839 8840 8902 8980 9065 9130 9131 9132 9186 9249 9262 9263 9302 9303 9327 9334 9341 9348 9367 9376 9393 9403 9434 9446 9454 9455 9457 9461 9467 9482. పాలకొల్లు: 5660 5904 5933 6009.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనివేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్పుటకు కంపెనీ వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 10-07-2023వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 02-07-2023 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం

విశాలాంధ్ర - గణపవరం: ప్రపంచ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం గణపవరం మండల కమ్యూనిటీ పారా మెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గణపవరం, పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల డాక్టర్లకు ఘనంగా సన్మానం చేశారు. గణపవరం పిహెచ్ సి డాక్టర్ పి సంతోష్ నాయుడు, డాక్టర్ పి కిరణ్మయి, పిప్పర పిహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ కె ప్రియాంక, డాక్టర్ ఐ దివ్యలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఏ ఆర్ కె పరమేశ్వర్లు, మండల కన్వీనర్ మండా సత్యనారాయణమూర్తి, కో- కన్వీనర్ వి. శివ శ్రీనివాసరావు, కె. అప్పారావు ,పానకాలరావు, జి. శ్రీను ,సత్యనారాయణ, ఎం. శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

- 25 మంది వైద్యులకు సత్కారం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రోగుల ప్రాణాలను కాపాడడం కోసం వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమని లయన్స్ క్లబ్ యూత్ క్యాంప్స్ జిల్లా చైర్మన్ పంతగాని వెంకన్న అన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కన్నం హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 25 మంది డాక్టర్లను సత్కరించారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బేబీ కమల తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పదహారు మంది డాక్టర్లను, పట్టణంలోని మరో ఎనిమిది మంది ప్రైవేటు డాక్టర్లను సత్కరించారు. ఈ సందర్భంగా పంతగాని వెంకన్న మాట్లాడుతూ వైద్యుల సేవలను కొనియాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు విశేష కృషి చేస్తున్న డాక్టర్ లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విపత్కర పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చేస్తున్న సేవలు అమోఘమన్నారు. డాక్టర్ బి సి రాయ్ జయంతి సందర్భంగా 1991 నుంచి ప్రతి సంవత్సరం జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా లయన్స్ క్లబ్ లు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైద్యులను సత్కరిస్తారన్నారు. లయన్స్ క్లబ్ యూత్ క్యాంప్స్ జిల్లా చైర్మన్ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తాను ఇటువంటి మంచి కార్యక్రమానికి ఆహ్వానించిన జంగారెడ్డిగూడెం క్లబ్ కార్యవర్గాన్ని వెంకన్న అభినందించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కొండపల్లి పండు, జిల్లా సేవ కోఆర్డినేటర్ అట్లూరి సురేష్, మెడికల్ క్యాంపు జిల్లా ఇన్చార్జ్ మద్దిపాటి నాగేశ్వరరావు, క్లబ్ నాయకులు దాసరి శేషు కుమార్, గోరంట్ల విజయరామరాజు, నంగులూరి జగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు

విశాలాంధ్ర-తణుకు: భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో క్యాచ్ ద రైన్ కార్యక్రమమును శనివారం స్థానిక మారుతి జూనియర్ కళాశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీటిని ఎలా సంరక్షించుకోవాలో అన్న అంశంపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు.. ఈ కార్యక్రమమును కళా జాతర స్ట్రీట్ ప్లే ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ సి.హెచ్.హెచ్. ఆర్.వి నాగరాజు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నీటిని ఎలా పొదుపు చేసుకోవాలి అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన కే శ్యాం కుమార్ (డ్వామా) కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇంకుడు గుంతల ద్వారా నీటిని ఎలా నిల్వ చేయాలి అని విద్యార్థులకు వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల సిబ్బంది నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు సానబోయిన ఝాన్సీ ప్రసన్న, జుత్తిగ అరుణ్ సాయి, వీరవల్లి సతీష్ జకంశెట్టి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- టినరసాపురం: ఏపిగుంట గ్రామంలో గ్యాస్ బండ పేలి తాటాకిల్లు దగ్ధమైన బొక్క గంగరాజు కుటుంబసభ్యులను తెలుగు దేశం పార్టీ నాయకులు శనివారం పరామర్శించి 50 కేజీల బియ్యం 16 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన గంగరాజు కుటుంబానికి రెవెన్యూ అధికారులు తక్షణ సహాయం అందించలేకపోవడం బాధాకరం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గంగరాజు కుటుంబానికి పక్కా గృహం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పోలవరం నియోజవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, చింతలపూడి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్మూర్తి, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సాధనాల బూసి బాబు, ఉపాధ్యక్షులు సిద్ధా శ్రీను, నాయకులు కాల్నీడి రాంబాబు, కాల్నీడి వెంకటరత్నం, పెద్దిన సత్యనారాయణ, పెద్దిన చంద్రశేఖర్, దాసరి చంద్రశేఖర్, కాసన్న నేని వెంకట్రావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాజు సేవా కార్యక్రమం అభినందనీయం

విశాలాంధ్ర - గణపవరం: ప్రముఖ దాత మానవతావాది గణపవరం గ్రామానికి చెందిన సాగిరాజు సుబ్బరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయక మని అఖిలభారత హేండ్ లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నంద్యాల రామలింగరాజు అన్నారు. శనివారం సుబ్బరాజు 85 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉచిత మంచినీటి సరఫరా కేంద్రం వద్ద నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామలింగరాజు మాట్లాడుతూ సుబ్బరాజు చేసే కార్యక్రమాలు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాదేటి సురేష్ కుమార్, బీజేపీ నాయకులు ఇంటి ఉదయ భాస్కర్, కొయ్యల వెంకట సుబ్బారావు, ఎ నాగసీతయ్య, పివి శ్రీనివాస్, సాగిరాజు సాయి రాజు ,దగ్గు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వేల్పుచర్లలో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర -ముసునూరు: మాట తప్పడంలో జగన్‌మోహన్‌రెడ్డిని మించిన నాయకుడు లేదని నూజివీడు నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధప్య ఫించను రూ.మూడువేలు ఇస్తానని గెలిచిన తర్వాత రూ.250లు పెంచుకుంటూ ఇవ్వడమే తప్ప ఒకేసారి ఇస్తానని మాట తప్పారన్నారు.పేదలకు పక్కా ఇల్లు నిర్మించి,రూ ఒక రుపాయికిరిజస్ట్రేషన్ చేస్తానని చెప్పి ఆ హామి మర్చిరన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత మూడు సంవత్సరాల వరకు నూతనంగా నిర్మించిన ఇండ్లకు ఏ ఇంటి లోను ఇవ్వని ఘనుడు జగన్ అన్నారు.కనీసం మరుగుదొడ్డి నిర్మించుకున్న లోను ఇవ్వని ముఖ్యమంత్రి జగన్,ఇక మిగిలింది జగనన్న కాలనీ నిర్మిణాలు ఇవి కుడా ఎన్నికల కోథ్ వచ్చే దాకా స్థలాలు మంజూరంటూ ఆశ చూపడమే తప్ప నిర్మించిదే లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవినేని ధలరామ్,గ్రామ పార్టీ అధ్యక్షులు మానం రాంబాబు,రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రాఘుబాబు,మానం విజయ్‌కుమార్,మెదరమెట్ల సురేంద్ర పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర -భీమవరం : ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు వారికి కాలవసిన ధ్రువ పత్రాలను అందించి జగనన్న సురక్ష పథకానికి మంచి ఫలితాలు తీసుకురావాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.శనివారం పురపాలక సంఘ పరిధిలో ఒకటవ వార్డు బుధవారం మార్కెటు వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు.128 వివిధ ధృవ పత్రాలను అందించా మని, చిన్న పిల్లలకు అధారు నమోదు కేంద్రం ఏర్పాటుచేశామని ఇన్చార్జి కమిషనరు జిల్లా కలెక్టరుకు వివరించారు. సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, వారికి కావలసిన ధ్రువ పత్రాలు ఉచితంగా అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం అన్నారు. సంక్షేమ పథకాలు అందిం చాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నెలరోజుల పాటు జిల్లాలో గ్రామ,వార్డు సచివాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మొదటిరోజు జగనన్నసురక్ష కార్యక్రమం ప్రారంభంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింద న్నారు. జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనరు కె టీ సుధాకర్, ఏ సి పి పి గౌరు, డి టి విద్యాపతి, మునిసి పల్ అధికారులు, సిబ్బంది,వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష

విశాలాంధ్ర-ఆకివీడు: రాష్ట్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని డిసిసిబి చైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. మండలంలోని సిద్దాపురం గ్రామంలో సచివాలయంలో తహసీల్దార్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పక్షపాతం లేకుండా కుల,మత పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. అనంతరం చినకాపురం గ్రామంలో రెండో రోజు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎండగండి శీను, సర్పంచ్ చిగురుపాటి చిట్టిబాబు, ఇందుకూరి నారాయణరాజు, మాజీ సర్పంచ్ తోట శివాజీ, మహిళా సమైక్య అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, పుప్పాల సత్యనారాయణ, రూరల్ బ్యాంక్ చైర్మన్ కేశిరెడ్డి మురళి, అనకాపవరం సర్పంచ్ నాతి రెడ్డి ఆదిలక్ష్మి అన్నవరం, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబంలో పిల్లలందరినీ చదివించే బాధ్యత తీసుకున్న సంఘసంస్కర్త ముఖ్యమంత్రి జగన్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొమ్ముగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో శనివారం తాడేపల్లిగూడెం మండల స్థాయి జగనన్న అమ్మఒడి సభ జరిగింది. దీనికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి జగనన్న అమ్మఒడి లబ్ధిదారులైన తల్లులు వారి పిల్లలు పాల్గొన్నారు. మంత్రి కొట్టు మాట్లాడుతూ విద్యారంగంలో ముఖ్యమంత్రి జగన్ తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులతో పిల్లల్లో ఆత్మస్థైర్యం ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. ప్రభుత్వ విద్యారంగం ప్రైవేటు కార్పొరేట్‌కు దీటుగా ఉందన్నారు. తాడేపల్లిగూడెం మండలానికి సంబంధించిన జగనన్న అమ్మఒడి రూ.18 కోట్ల 86 లక్షల 56 వేల విలువైన చెక్కును లబ్ధిదారులైన తల్లులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష నియోజకవర్గ ప్రత్యేక అధికారి అడపా దుర్గేష్ జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ శేషులత, మాజీ జెడ్పిటిసి మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్ కుమార్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ గ్రామ సర్పంచ్ తాడేపల్లి బేబీ ఎంఈఓ హనుమ ఎంపీడీవో విశ్వనాథం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులను గుర్తించి నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: వైద్య సిబ్బంది రోగుల పట్ల వ్యాధులను గుర్తించి వాటి నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారిని డాక్టర్ ఆశ సూచించారు. శనివారం జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సికిల్ సెల్ అనీమియా కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత అనేది కొంతమేరకు జన్యుపరమైన లోపం వలన వస్తుందని అన్నారు క్రమంగా మందులు వాడితే కొంతమేర నయం కావచ్చన్నారు. ఈ వ్యాధి ఉన్నవారికి నెల నెల ప్రభుత్వం నుండి పదివేల రూపాయలు పించను వస్తుందని అన్నారు. సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అంతకుముందు దర్భ గూడెం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పోషకాహారం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో రా జీవు, సందీప్, డాక్టర్ సుష్మ గాయత్రి, ఎంపీపీ కే పోచమ్మ, సర్పంచ్ సిరి జగదాంబ, ఉపసర్పంచ్ బొంత రవితేజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కలిదిండి: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సేవలు అందలేదని పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని కాళ్ల పాలెం గ్రామ సచివాలయం వద్ద సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగనన్న పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అర్హత ఉండి పథకాలు అందనప్పటికీ వివిధ కారణాలవల్ల సంక్షేమ పథకాలు అందకపోతే అందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి. శ్రీదేవి, ఎంపీటీసీ పేటేటి. రామకృష్ణ, పెటేటి భోగేశ్వర రావు, టి. సింగరయ్య, జగన్, ఎంపీడీవో రాంబాబు, పిహెచ్సి వైద్యులు ప్రసాద్, ఏపిఎం సత్యనారాయణ, సచివాలయ సహాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందజేయటమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-ఉంగుటూరు: సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు అన్నారు. ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ పుత్సకాయల విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు.ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తారని అన్నారు. అర్హత ఉన్నవారికి సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న ముఖ్య ఉద్దేశంతో సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వాలంటరీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన అధినేత సువర్ణరాజు జన్మదిన వేడుక

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గం జనసేన అధినేత డి.సువర్ణ రాజు జన్మదిన వేడుకలు జనసేన నేతలు ఘనంగా నిర్వహించారు దేవరపల్లి మండలం కృష్ణ పాలెం లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా దేవరపల్లి మండల జనసేన అధ్యక్షుడు కాటన్ గణేష, దేవరపల్లి పట్టణ జనసేన అధ్యక్షుడు కంబాల సత్తిబాబు మాట్లాడుతూ విద్యా వేత్తగా దేవర పెల్లిలో పిజియన్ డిగ్రీ కళాశాల స్థాపించి అనేక మంది విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో విద్యావంతులను చేశారని గుర్తు చేశారు. విద్యా రంగ నుండి రాజకీయ రంగంలో ప్రవేశించిన సువర్ణ రాజు జనసేన పార్టీలో చేరి అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పండ్లు స్వీట్లు అందజేశారు జనసేన నేత డి సువర్ణ రాజు మాట్లాడుతూ తనపై అభిమానంతో జనసేన పార్టీ నేతలు తన జన్మదిన వేడుకలు చేయటం ఆనందదాయకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకురాలు జి. శ్యామలాదేవి జనసైనికులు అనిశెట్టి గంగరాజు పిల్లి కాంతారావు కాళ్ళ వెంకటరత్నం సత్తిబాబు పుట్ట కాశి అనిశెట్టి శ్రీను ఆరేటి రత్నం పోసి పాండు చాపల నాగరాజు గోపాలపురం నియోజకవర్గంలో జనసైనికులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిఠాపురం సబ్ స్టేషన్ వద్ద పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఉపసంహరించుకోవాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి కే చిన్న కోనేటి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తున్న విధానాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని నూతన విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసి ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై అధికబారాలు మోపుతున్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎన్నికల ముందు ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి హామీలు అమలు చేయాలని మేము అధికారంలోకి వస్తే చార్జీలు బాదుడు ఉండదని చెప్పిన మాటల్ని వైసిపి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని, ఇప్పటికే అధిక ధరలతో సతమత మవుతున్న ప్రజలు. ప్రజలపై విద్యుత్తు చార్జీలు విధించడం కరెక్ట్ కాదని వరదలు, వర్షాలు వస్తే వృధాగా సముద్రంలోకి నీటి పోతుందని ప్రాజెక్టులు, డ్యాములు కడితే జల విద్యుత్తు అతి చౌకగా వినియోగంలోకి వస్తుందని 2015లో బకాయివన్న విద్యుత్ సంస్థలకే బాకీలను పూడ్చేందుకు ఇప్పుడు ప్రజలపై అధిక భారాలు వేయడం సమంజసం కాదని డిమాండ్ చేశారు. విద్యుత్తు చార్జీలు తగ్గించని పక్షంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలోకి వస్తారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాల నాయకులు కరణం విశ్వనాథం, జి వీరబాబు, కె మణి, వి సూర్యనారాయణ, శ్రీరామదాసు రాజేష్, ఎం అర్జున్ రావు, కొత్తపెల్లి మండల సిఐటియు నాయకులు కే నాగేశ్వరరావు, కేవివి సత్యనారాయణ, సిహెచ్ సాంబశివ, జి అప్పారావు, పి సూర్య ప్రకాష్, నాగన్న, ఆర్ సత్తిబాబు, బొడ్డపాటి అప్పారావు, వీర్ని ప్రసాదు, మాణిక్యాలరావు, కొడమంచిలి అప్పన్న, డి శ్రీనివాసు, గుణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సీఎం జగన్

విశాలాంధ్ర - పెదపూడి : రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిర స్థాయిగా నిలిచిపోయినట్లు అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో సర్పంచ్ కొటికలపూడి చినబాబు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏఏ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూర్చుతుందో వివరించారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాలయ వెంకటలక్ష్మి వెంకటరమణ, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, గ్రామ కన్వీనర్ గాజుల మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగపరుచుకోండి

విశాలాంధ్ర - శంఖవరం : జగనన్న సురక్ష పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం పరచు కోవాలని శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు తెలిపారు. శనివారం శంఖవరం మండ లంలో వజ్రకూటం, నెల్లిపూడి సచివాలయాల్లో జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు అవసరమైన ధృవపత్రాలను ఎంపీపీ పర్వత రాజబాబు ఎంపీడీవో గరగ శివరామకృష్ణయ్య చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. గ్రామాలలో ఏ ఒక్క లబ్దిదారుడు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడకూడదు అనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్ష పథకం ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరాల శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పసలపూడిలో మాజీ ఎమ్మెల్యే పరామర్శలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలం లోని పసలపూడి లో వివిధ కారణాలపై మరణించిన వారి కుటుంబ సభ్యులను శనివారం నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త కంటిపూడి సూర్యనారాయణ, కొనకళ్ల పేదబాలాజీ తల్లి బంగరమ్మ, కోమట్లపల్లి కృష్ణారావు కుమారులు వెంకటరత్నం, ధనరాజు ల కుటుంబ సభ్యులను ఆయన కలిశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, చిట్టూరి సూర్యనారాయణ, తణుకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ బాలుసు వెంకటరత్నం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల సామేశ్వరరావు, తణుకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాకర్ల బాపయ్య , గ్రామ మాజీ సర్పంచ్ కాకర్ల సుబ్బారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ స్థలాన్ని అమ్ముకుంటే ఊరుకోం

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు నగర పంచాయతీలో గల మార్కెట్ స్థలాన్ని ఖాళీ చేయించి స్థానిక ప్రజాప్రతినిధి అధికారులు కుమ్మక్కై అమ్ముకుందామని చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆరోపించారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు నగర పంచాయతీలో గల రాయవరం రోడ్ లో గల మార్కెట్‌ని గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులు ఖాళీ చేయించాలని జెసిబితో మార్కెట్ వద్దకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వర్మ స్థానిక వ్యాపారస్తులతో కలిసి జెసిబిని అడ్డుకున్నారు. మార్కెట్లో షాపులను తొలగిస్తే ఊరుకోబోమని అధికారులపై మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అనంతరం గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌కి తరలి వెళ్లి గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యాపారస్తులతో కలిపి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధిపై మున్సిపల్ కమిషనర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గుండ్ర సుబ్బారావు పిల్లి చిన్న, అట్టగర్ల శివ, నూతాటి ప్రకాష్, కౌన్సిలర్ సుబ్బులు, పెచ్చెట్టి వీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమణ క్వారీని అడ్డుకున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో అనధికారంగా సాగుతున్న కోదండరామ చెరువు అక్రమ క్వారీని జనసేన నాయకులు అరవ వెంకటాద్రి నాయుడు జనసైనికులు, వీర మహిళలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం అడ్డుకొని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారులు తాత్కాలిక పరిమితులు తెచ్చుకుని ఈ క్వారీని సుమారు 30 నుండి 40 అడుగులు లోతు అధిక లోడుతో మితిమీరిన వేగంతో రాత్రి పగలు గ్రామంలో లారీలు నడుపుతూ గ్రామస్తులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని, కనీసం గ్రామస్తులు రోడ్లపై నడిచే దుస్థితి కూడా లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టి కోర్టులు చుట్టూ తిప్పుతున్నారని, ఈ అక్రమ తవ్వకాల వల్ల స్థానికులు, పశువులు ఆ గుంతలలో పడి మృత్యువాత పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులకు అభ్యర్థించినా వారు కనీసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ అక్రమాన్ని అడ్డుకోవడం జరిగిందని, ఈ తవ్వకాలు పూర్తిగా ఆపి ఆ గుంతలను పూడ్చే వరకు నిద్రాహారాలు మాని అచ్చటే ఉండి మా చెరువును, గ్రామాన్ని పరిరక్షించుకుంటామని, అప్పటివరకు ఉద్యమం ఆపేది లేదని దీనిపై ఎంతవరకు అయినా పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి గ్రామ ప్రజలు, జనసైనికులు పాల్గొన్నారు.

తులసి చందు పై హిందుత్వవాదుల వేధింపులను ఖండించండి

విశాలాంధ్ర - నిడదవోలు : జర్నలిస్ట్ తులసి చందు పై హిందుత్వవాదుల వేధింపులను ఖండించాలని గడ్డం రవీంద్రబాబు అన్నారు. కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి గోదావరి జిల్లాల కార్యదర్శి గెడ్డం రవీంద్రబాబు అధ్యక్షతన నిడదవోలు మండలం సమిస్రగూడెంలో తులసి చందు జర్నలిస్టు కు మద్దతుగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా హిందుత్వవాదులు తులసి చందును వేధిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ఆమెకు మద్దతుగా అనేక దళిత ప్రజాసంఘాలు మద్దతు తెలియజేస్తున్నాయని తెలిపారు. ఉపాచట్టాన్ని రద్దు చేయాలని మేధావులు కవులు అందర్నీ విడుదల చేయాలని జర్నలిస్టుల మీద వేధింపులు ఆపాలని సమావేశంలో కోరారు.ఈ కార్యక్రమంలో వరుణ్ రాజు వెంకట్ సతీష్ రాజు మహేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

704 సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం చంద్రవరం గ్రామ సచివాలయంలో క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో చాగల్లు ఎంపీడీవో బి. రాంప్రసాద్ ఉద్యోగులకు, సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు ప్రజా సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో నందిగంపాడు సచివాలయంలో 194 మందికి మరియు చంద్రవరం సచివాలయంలో 510 మందికి సర్టిఫికెట్స్ అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆధార్ సేవలు నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకులాల్లో అడ్మిషన్లకు కొత్తూరులో కౌన్సిలింగ్

విశాలాంధ్ర - అనపర్తి : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులాలు అనపర్తి శివారు కొత్తూరు, ఏ మల్లవరం, ద్రాక్షారామ, గోడిలో 2023 - 24 ఏడాదికి మిగిలి ఉన్న ఎంపీసీ, బైపీసీ (ఇంగ్లీష్ మీడియం) మొదటి ఏడాది ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించబడునని ప్రిన్సిపల్ చింతా మధుసూదన్ రావు తెలిపారు. శనివారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ అడ్మిషన్లు కౌన్సిలింగ్ అధికారి ఆదేశాల మేరకు ఈనెల 4 వ తేదీన ఉదయం 10 గంటలకు అనపర్తి శివారు కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని దరఖాస్తు చేసుకునేవారు 10 గంటల లోపు ధ్రువపత్రాలు దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మాత్రమే అర్హులని మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని ఇతర వివరాలకు దగ్గర్లో ఉన్న గురుకులాల్లో అభ్యర్థులు సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ చెప్పారు.

ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదు

విశాలాంధ్ర - నిడదవోలు : తెలుగుదేశం పార్టీ ఇంటింటా ప్రచారంలో పలువురు తమ సమస్యలను వెలిబుచ్చుతున్నారని వైసీపీ ప్రభుత్వంలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి కానరావడం లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందుల సత్యనారాయణ అన్నారు.తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విస్తృత ప్రచారంలో భాగాంగా పట్టణంలో గాంధీనగర్లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలోపట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు గూడపాటి వెంకట్రావు, వాకలపూడి వెంకటరత్నం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబటి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లకు సన్మానం

విశాలాంధ్ర - చాగల్లు : మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు పోలిశెట్టి శ్రీ నివాసరావు ఆధ్వర్యంలో శనివారం డాక్టర్స్ దినోత్సవము సందర్భంగా స్టార్ హెల్త్ క్లీనిక్ వైద్యులు కె ధనవర్ధన్ ను ఘనంగా సత్కరించి జ్ఞాపిక ను అందజేసారు. చాగల్లు నెలటూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడి సూర్యప్రకాశరావుఆధ్వర్యంలో డాక్టర్ ఆలపాటి సాంబశివరావు డాక్టర్ ఆలపాటి వెంకట కిషోర్. డాక్టర్ రవి కిషోర్ లను ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో పిచ్చికల వివి సత్యనారాయణ, కోడి శ్రీనివాసరావు, కోడి నాగేశ్వరరావు, గ్రంధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ కార్యాలయ ముట్టడికి తరలి రావాలి

-రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి పిలుపు

విశాలాంధ్ర - కిర్లంపూడి : 15వ ఆర్థిక సంఘం నిధులును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని జులై మూడో తేదీన తాడేపల్లి లో తలపెట్టిన రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యాలయం ముట్టడికి తరలిరావాలని రాష్ట్రంలోని సర్పంచ్ లకు ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, అల్లు విజయకుమార్ పిలుపునిచ్చారు. 15వ ఆర్థిక నిధులు విడుదల కోసం,రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రిజిస్ట్రేషన్ చార్జీలు, ఐదవ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులు, సర్పంచుల గౌరవ వేతనం తదితర సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ఆధ్వర్యంలో జరిగే ఈ ముట్టడి కార్యక్రమానికి సర్పంచులు ప్రతి ఒక్కరూ తరలిరావాలన్నారు.మన నిధులు సాధించుకోవడం కోసం జరిగే కృషిలో సర్పంచ్ లు అందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా విజయకుమార్ ఒక ప్రకటనలో కోరారు.